


కెరటం న్యూస్
(సామాన్యుడి ఆయుధం)
శుక్రవారం 13, నవంబర్ 2026

ఖమ్మం ప్రతిష్టను పెంచేలా

బాలోత్సవం

డా. తుమ్మల యుగందర్ ప్రశంసలు

వనం నాగయ్య, కెరటం న్యూస్



ఖమ్మం నగరంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో గత రెండు రోజులుగా నిర్వహించిన రాష్ట్రస్థాయి ఖమ్మం బాలోత్సవ్ సంబురాలు ఖమ్మం ప్రతిష్టను మరింతగా పెంచాయని తెలంగాణ కాంగ్రెస్ యువ నాయకుడు తుమ్మల యుగంధర్ పేర్కొన్నారు. స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో బాలోత్సవ్ ముగింపు వేడుకలకు తుమ్మల యుగేందర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. వారధి ఫౌండేషన్, ఖమ్మం డాన్సర్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా నిర్వహించిన బాలోత్స వ్ వేడుకల ముగింపు సభ గురువారం జరగగా తుమ్మల యుగేందర్ ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఈసందర్భంగా తుమ్మ ల యుగేందర్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి లో నిర్వహించిన బాలోత్సవ్ కు అనూ హ్య స్పందన రావడం నిర్వాహకుల సామ ర్థ్యాన్ని ప్రతిబింబిస్తుంది అన్నారు. పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి బాలోత్సవ్ లు దోహద పడుతున్నా యని తెలిపారు. పిల్లలు మరింత చురుకుగా మానసిక, శారీరక దృఢత్వం పెంచడానికి బాలోత్సవ్ పోటీలు ఉపయోగపడుతు న్నాయని తెలిపారు. కళల ప్రదర్శనల ద్వా రా పిల్లల్లో సహకార గుణం, క్రమశిక్షణ, పోటీతత్వం అలవరుతుం దని చెప్పారు. బాలోత్సవ్ నిర్వాహకులు వారధి ఫౌండేషన్ చైర్మన్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను వెలికి తీయడానికి ప్రతిష్టా

2వ పేజీలో



అథ్లెటిక్స్‌లో అదరగొట్టిన

త్రివేణి విద్యార్థిని



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ఖమ్మంలోని త్రివేణి పాఠశాల 9వ తరగతి విద్యార్థిని భీమాల రుతిక అద్భుత ప్రతిభ కనబరిచి రెండు బంగారు పతకాలు, ఒక కాంస్య పతకం సాధించి, జాతీయ స్థాయి పోటీకి అర్హత పొందిది. హనుమకొండలోని జేఎన్ఎస్ స్టేడియంలో నవంబర్ 10 నుంచి 12 వరకు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ స్టేట్ ఆధ్వర్యంలో నిర్వహించిన 2026--27 రాష్ట్రస్థాయి పోటీల్లో అండర్-14 విభాగంలో ఖమ్మం జిల్లా తరఫున రుతిక పాల్గొంది. 100 మీటర్ల పరుగు, 4ఐ100 మీటర్ల రిలేలో ప్రథమ స్థానం సాధించి స్వర్ణ పతకాలు, 200 మీటర్ల పరుగులో తృతీయ స్థానం సాధించి కాంస్య పతకం గెలుచుకుంది. రాష్ట్రస్థాయిలో మూడు పతకాలు సాధించిన రుతికను పాఠశాల డైరెక్టర్ డా. గొల్లపూడి వీరేంద్ర చౌదరి, ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్ ప్రత్యేకంగా అభినందించారు. క్రీడల్లో ప్రతిభతో పాటు క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర సాధనతో విజయాలు సాధించడం అభినందనీయమని పేర్కొంటూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థిని విజయంపై సి.ఆర్.ఓ కాట్రగడ్డ మురళికృష్ణ, వైస్ ప్రిన్సిపాల్స్ స్వప్న, ముస్తఫా, క్యాంపస్ ఇంచార్జ్ విక్టర్ చార్లెస్, ట్రాన్స్‌పోర్ట్ ఇంచార్జ్ సందీప్, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

త్రివేణి విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

32వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ (ఎన్‌సిఎసి) ఖమ్మం జిల్లా స్థాయి పోటీల్లో త్రివేణి పాఠశాల ఇంపాక్ట్ విభాగం 9వ తరగతి విద్యార్థులు డి. హరిచరణ్, బి. వర్షన్ విశేష ప్రతిభ కనబరిచారు. జిల్లా స్థాయిలో ప్రదర్శించిన 120 ప్రాజెక్టుల్లో వీరు రూపొందించిన "జతీశీజూ =వంఱుబవ్ శీ జప్తవఎఱుఖ్రిం" ప్రాజెక్టు టాప్-6లో ఒకటిగా నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. గైడ్ టీచర్ కె. సుధాకర్ మార్గదర్శకత్వంలో విద్యార్థులు ఈ వినూత్న ప్రాజెక్టును రూపొందించారు. 120 ప్రాజెక్టుల నుంచి ఎంపికైన ఆరు ఉత్తమ ప్రాజెక్టుల్లో చోటు సంపాదించడం పట్ల పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డా. గొల్లపూడి వీరేంద్ర చౌదరి, ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్‌లతో పాటు సి. ఎస్. ఓ. సుబ్బారావు, జాట్ ఇంచార్జ్ అర్చనా ఠాకూర్ విద్యార్థులను, గైడ్ టీచర్ కె. సుధాకర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల పరిశోధనా దృక్పథం, సృజనాత్మక ప్రశంసిస్తూ రాష్ట్రస్థాయిలోనూ విజయాన్ని సాధించి పాఠశాలకు మరింత గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు.

ఖమ్మం ప్రతిష్టను పెంచేలా బాలోత్సవం



మొదటి పేజీ తరువాయి...

త్మకం గా సాహ సోపేతంగా ఈరాష్ట్రస్థాయి బాలోత్సవ్ నిర్వహించామని వివరించా రు. పిల్లల్లో ప్రతి ఒక్కరిలో ఏదో ఒక సృజన దాగి ఉంటుందని ఈ సృజన ను పాఠశాలల ద్వారా ఉపాధ్యా యులు, గృహాల్లోని తల్లిదండ్రులు పరిశీలించి ప్రోత్సహించాలని సూచించారు. రాష్ట్రస్థాయి బాలోత్స వ్ ఘనవిజయం సాధించడం తమకు మరింత సంతృప్తిని కలుగ జేసింద ని, ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో రాష్ట్రస్థాయి,జాతీయస్థాయి బాలోత్సవ్ లను నిర్వహిం చడానికి ప్రేరణ కలిగిందని తెలియజేశా రు. ఈ కార్యక్రమంలో బ్లూమింగ్ మైండ్ స్కూల్ కరస్పాండెంట్ అశోక్ రెడ్డి,డాక్టర్ రాధికా రాణి, కొల్లి కల్పన, స్మార్ట్ కిడ్జ్ స్కూల్ డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ఖమ్మం డాన్సర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రాయల్ నాగరాజు, జిల్లా నాయకులు చిక్కుళ్ళ వెంకటేష్, పగిళ్లపల్లి రాజు, ఆర్ ఎన్ ప్రసాద్, రాజేష్, భవాని శంకర్, ముఖేష్, నాని సతీష్, సంతోషి, పాల్గొన్నా రు. సభానంతరం సాంప్రదాయనృత్యాలు, జానపద నృత్యాలు, ఫ్యాన్సీ డ్రెస్ పోటీల లో గెలుపొందిన సీనియర్, జూని యర్ విజేతలకు అతిధులు బహుమతి ప్రధానం చేశారు. గత రెండు రోజులుగా నిర్వహిం చిన రాష్ట్రస్థాయి ఖమ్మం బాలోత్సవ్ సంబు రాలు గురువారం రాత్రి తో ముగిసాయి. బాలోత్సవ్ పోటీలకు అనూహ్య స్పందన రావడం నిర్వాహకుల సామర్థ్యానికి దర్పణం పట్టాయి.

అంబరాన్నంటిన రాష్ట్రస్థాయి బాలోత్సవ్ సంబురాల పోటీలు.

స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఖమ్మం బాలోత్సవ్ సంబురాలు బాలల సృజనాత్మకతకు దర్పణం పట్టాయి. రెండో రోజు గురువారం సాంప్రదాయ నృత్యాలు, జానపద నృత్యాల విభాగాలలో గ్రూప్ డాన్స్ పోటీలలో విద్యార్థులు సత్తా చాటారు. ఫాన్సీ డ్రెస్ పోటీలలో చిన్నారులు ఎల్ నినో, కాలుష్యం, పర్యావరణ పరిరక్షణ అంశాలతో వస్త్రధారణతో పోటీలలో పాల్గొన్నారు. అదేవిధంగాచిన్నారులు భగత్ సింగ్,వీరనారి రాణి రుద్రమదేవి, శ్రీ వెంకటేశ్వర స్వామి, సైనికుడు, రైతు, రాకెట్,తదితర వేషధారణలతో అలరించారు. ఫాన్సీ డ్రెస్ చిన్నారులకు స్మార్ట్ కిడ్జ్ స్కూల్



డైరెక్టర్ చింతనిప్పు సుకన్య ప్రశంసా పత్రాలను అంద జేశారు. జానపద గ్రూప్ డాన్స్ విభాగంలో, సాంప్రదాయ గ్రూప్ డాన్స్ విభాగంలో విద్యార్థులు సాంప్రదాయ వస్త్రధారణతో, ప్రాప రీప్లస్‌తో పాటకు అనుగుణంగా లయబద్ధంగా నృత్యాలు చేస్తూ సభా ప్రాంగణాన్ని రెండో రోజు ఉర్రూత లూగిం చారు. తమ పిల్లలు ప్రదర్శించిన నృత్యాలను అతిపెద్ద డిజిటల్ స్క్రీన్, డిజిటల్ లైట్ల వెలుగుల్లో తిలకించి తల్లి దండ్రులు మధురానుభూతిని చెందారు. అది పెద్ద వేదికపై తమ పిల్లలు చేసిన నృత్య ప్రదర్శ నలకు పేరెంట్స్ ఫిదా అయ్యారు. పోటీల్లో పాల్గొన్న పిల్లలకు, వారి తల్లిదండ్రులకు, అతిధులకు నిర్వాహ కులు షడ్రుచుల విందు భోజనాన్ని అందించడంతో ప్రతి ఒక్కరూ బాలోత్సవ్ నిర్వ హణ పట్ల సంతృ ప్తిని వ్యక్తం చేశా రు. గత నెల రోజులుగా నిర్వా హకుల కృషికి బాల బాలికల నుంచి అనుహ్య స్పందన రావడం తో బాలోత్సవ్ నిర్వాహకుల్లో ఆనందోత్సవాలు వెల్లి విరిసాయి. బాలోత్స వ్ సంబురాలను, బహుమతి ప్రధానోత్సవ వేడుకలను వారధి ఫౌండేషన్ చైర్మన్ చింతని ప్పు కృష్ణ చైతన్య, ఖమ్మం డాన్సర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రాయల్ నాగరాజు, జిల్లా నాయకులు చిక్కుళ్ళ వెంకటేష్, పగిళ్ల పల్లి రాజు, ఆర్ ఎన్ ప్రసాద్, రాజేష్, భవాని శంకర్, ముఖేష్, సతీష్, నాని, సంతో షి పర్యవేక్షించారు. కార్యక్రమం సక్సెస్ అయింది

కారేపల్లి

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ఖమ్మం జిల్లా కారేపల్లి మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం మండల స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి ఆలేటి ప్రమీల అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో తహసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు, ఎంపీడీవో బానోతు పద్మతో పాటు మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని వివిధ శాఖల ద్వారా చేపడుతున్న అభివృద్ధి పనులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరు, ఇప్పటివరకు సాధించిన ప్రగతిపై శాఖల వారీగా సమీక్షించారు. ఆయా శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికలను సమావేశంలో వివరించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలు, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులపై చర్చించి వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై

విద్యుత్తోనే ప్రగతి సమాజ..

త్రివేణి డైరెక్టర్

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, విద్యావేత్త మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని నవంబర్ 11న జాతీయ విద్యా దినోత్సవ వేడుకలను ఖమ్మంలోని త్రివేణి పాఠశాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. దేశ విద్యావ్యవస్థ అభివృద్ధికి ఆయన చేసిన విశేష కృషి, విద్యారం గంలో తీసుకొచ్చిన సంస్కరణలు, అందరికీ నాణ్యమైన విద్య అందించాలనే ఆయన ఆశయా లను విద్యార్థులకు వివరించారు. డైరెక్టర్ డా. గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ.. విద్య అనేది వ్యక్తి వికాసానికే కాకుండా సమాజ అభ్యున్నతికి కూడా అత్యంత శక్తివంతమైన సాధనమని అన్నారు. ప్రతి విద్యార్థి విద్య ద్వారా ఉన్నత లక్ష్యాలను చేరుకోవడంతో పాటు సృజనాత్మకత, శాస్త్రీయ

మిరప పంటలో నల్ల తామర నివారణకు

సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

మిరప పంటలో నల్ల తామర నివారణకు రైతులు సమగ్ర సస్యరక్షణ, యాజమాన్య పద్ధతులను తప్పనిసరిగా పాటించాలని కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు మరియు సీఏబీఐ స్వచ్ఛంద సంస్థ వారు సూచించారు. వైరా కృషి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో ఖమ్మం, వరంగల్ ఉమ్మడి జిల్లాలకు చెందిన ఉద్యాన శాఖ అధికారులు, అభ్యుదయ రైతులకు మిరపలో నల్ల తామర ఉధృతి, నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఎం.వి. మధుసూదన్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో అధిక విస్తీర్ణంలో మిరప సాగు చేస్తున్నారని, ప్రస్తుతం జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో నల్ల తామర పురుగు ఆశించినట్లు గుర్తించామని తెలిపారు. రైతులకు సస్యరక్షణ చర్యలపై వివిధ మార్గాల ద్వారా అవగాహన కల్పిస్తూ, పంట నష్టాన్ని తగ్గించేందుకు చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. వరంగల్ ఉమ్మడి జిల్లాల నుంచి హాజరైన జిల్లా ఉద్యాన అధికారులు తమ జిల్లాల్లో మిరప సాగు పరిస్థితులు, పంట వివిధ దశల్లో ఉన్న తీరు, నల్ల తామర ఉధృతి వివరాలను శాస్త్రవేత్తలకు తెలియజేశారు. అనంతరం ఉద్యాన శాస్త్రవేత్తలు డా. అనిత, డా. ప్రశాంత్, డా. పావని మరియు సీఏబీఐ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి మంజరి రైతులకు నల్ల తామర నివారణకు చేపట్టాల్సిన సమగ్ర యాజమాన్య పద్ధతులు, సస్యరక్షణ చర్యలను వివరించారు. పంటను నిరంతరం పరిశీలించడం, పురుగు ఉధృతిని గుర్తించడం, అవసరమైన నివారణ చర్యలను సకాలంలో చేపట్టడం ద్వారా పంట నష్టాన్ని తగ్గించవచ్చని తెలిపారు. అలాగే మొబైల్ యాప్‌ల సహాయంతో పంటలో వచ్చే తెగుళ్లు, పురుగులను గుర్తించి తగిన నివారణ చర్యలు తెలుసుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో వైరా ఉద్యాన అధికారి ఆకుల వేణు, ఖమ్మం, వరంగల్ ఉమ్మడి జిల్లాల ఉద్యాన అధికారులు, అభ్యుదయ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రైతులు తమ సందేహాలను శాస్త్రవేత్తలను అడిగి నివృత్తి చేసుకున్నారు.